ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
మంగళవారం
30 డిసెంబర్
2025



# నాణ్యమైన విద్యతో ఎస్.వీ.ఎన్ అజేయం




- కార్పొరేట్ హెూరులోనూ ఎస్.వీ.ఎన్ పదిలం డీఆర్డీఓ నాగిరెడ్డి
- ఉన్నత పదవుల్లో ఈ పాఠశాల విద్యార్థులు ఉండటం గర్వకారణం
- 130 మంది ఎస్.సీ, ఎస్టీ విద్యార్థులకు విద్య అందించడం గొప్ప సంస్కారం
- వైభవంగా ప్రారంభమైన SVN స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్'
- అక్షర సేద్యంలో 'ఎస్.వీ.ఎన్' అజేయం.. 30 ఏళ్ల ప్రస్థానంపై డీఆర్డీఓ నాగిరెడ్డి ప్రశంసల జల్లు




యాదగిరిగుట్ట, డిసెంబర్ 29 (రోమింగ్ న్యూస్):
నేటి ఆధునిక విద్యా ప్రపంచంలో కార్పొరేట్ విద్యా సంస్థల ఆర్భాటాలు, వ్యాపార ధోరణులు పెరిగిపోతున్నా.. మూడు దశాబ్దాలుగా చెక్కుచెదరని నైతిక విలువలతో, నాణ్యమైన విద్యను అందిస్తూ ఎస్.వీ.ఎన్ (SVN) డిజిటల్ స్కూల్ ఒక ధ్రువతారలా నిలుస్తోందని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి (DRDO) నాగిరెడ్డి కొనియాడారు. సోమవారం యాదగిరిగుట్టలోని ఎస్.వీ.ఎన్ స్కూల్ 30 ఏళ్ల వేడుకల 'త్రిలుమినా' సందర్భంగా ఏర్పాటు చేసిన SVN స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్'లను ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు.

**అక్షర సేద్యంలో అజేయమైన 30 ఏళ్ల ప్రస్థానం**

ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ, ఒక విద్యాసంస్థ మూడు దశాబ్దాల పాటు ఒకే నిబద్ధతతో కొనసాగడం సామాన్యమైన విషయం కాదన్నారు. "నేడు ఎంతో మంది ఎస్.వీ.ఎన్ పూర్వ విద్యార్థులు దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్నత స్థాయి అధికారుల హెూదాలో, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా, వైద్యులుగా స్థిరపడటం చూస్తుంటే, ఈ పాఠశాల పునాదులు ఎంత బలంగా ఉన్నాయో అర్థమవుతోంది. పోటీ ప్రపంచంలో కేవలం మార్కుల కోసం కాకుండా, సమాజంలో అత్యున్నత స్థానాల్లో నిలబడేలా విద్యార్థులను తయారు చేయడం గర్వించదగ్గ విషయం" అని ఆయన పేర్కొన్నారు.



## క్రీడలు సృజనాత్మకత మరియు విలువలు పెరిగేందుకు దోహదం

విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధిలో క్రీడల పాత్రను వివరిస్తూ నాగిరెడ్డి ప్రత్యేకంగా ప్రస్తావించారు. "క్రీడలు కేవలం శారీరక దృఢత్వానికే కాదు, విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకు మరియు నాయకత్వ విలువలు పెరిగేందుకు అద్భుతంగా దోహదపడతాయి. మైదానంలో గెలుపోటములను సమానంగా స్వీకరించడం నేర్చుకున్న విద్యార్థి, జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోగలడు" అని ఆయన వివరించారు. ఈ ఛాంపియన్‌షిప్ విద్యార్థుల్లో జట్టు స్ఫూర్తిని (Team Spirit), క్రమశిక్షణను పెంపొందిస్తుందని ఆయన ఆకాంక్షించారు.

## సామాజిక బాధ్యతలో సాటిలేని సంస్కారం

లాభార్జనే ధ్యేయంగా సాగుతున్న నేటి విద్యా వ్యవస్థలో, ఎస్.వీ.ఎన్ స్కూల్ చూపుతున్న సామాజిక దృక్పథం అభినందనీయమని డీఆర్డీఓ అన్నారు. సుమారు 130 మంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ప్రత్యేక స్కీం కింద ఉచితంగా లేదా రాయితీతో విద్యను అందించడం గొప్ప సంస్కారమని కొనియాడారు. కరస్పాండెంట్ గొట్టిపర్తి భాస్కర్ తన ఉదారతతో అణగారిన వర్గాల పిల్లలకు విద్యా వెలుగులు పంచుతున్నారని, ఈ సేవా దృక్పథమే సంస్థను ఈ స్థాయికి చేర్చిందని కొనియాడారు.

## వైభవంగా స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్

పాఠశాల మైదానంలో విద్యార్థుల కేరింతల మధ్య క్రీడా సంబరాలు అంబరాన్నంటాయి. విద్యార్థులు వివిధ క్రీడా విభాగాల్లో తమ ప్రతిభను చాటారు. స్కూల్ కరస్పాండెంట్ గొట్టిపర్తి భాస్కర్, ప్రిన్సిపాల్ గొట్టిపర్తి మాధురి మరియు డైరెక్టర్ గొట్టిపర్తి వృతిక్ మాట్లాడుతూ.. విద్యార్థులు కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా క్రీడల్లో కూడా రాణించాలని, పట్టుదలతో తమ లక్ష్యాలను చేరుకోవాలని పిలుపునిచ్చారు.

### ముఖ్య అంశాలు:

- కార్పొరేట్ హెూరులోనూ చెక్కుచెదరని ఎస్.వీ.ఎన్ విలువల విద్య.
- ఉన్నత పదవుల్లో ఈ పాఠశాల పూర్వ విద్యార్థులు ఉండటం సంస్థకు గర్వకారణం.
- పేద విద్యార్థులకు అండగా నిలుస్తున్న విద్యాసంస్థ యాజమాన్యం.
- క్రీడా స్ఫూర్తితో విద్యార్థుల ఉత్సాహపూరిత భాగస్వామ్యం.
- ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని క్రీడాకారులను ఉత్సాహపరిచారు. మూడు దశాబ్దాల విద్యా ప్రస్థానంలో ఎస్.వీ.ఎన్ సాధించిన విజయాలు ఈ వేడుకల్లో ప్రతిబింబించాయి.
















